ఒకే ప్రయత్నంలో..

చదువు.. ఉద్యోగం సాధించేలా ప్రణాళిక

- కళాశాలల్లో టీఎస్‌కేసీ ఆధ్వర్యాన శిక్షణకు మొగ్గు



ఉద్యోగానికి ఎంపికైన వారికి నియామకపత్రం అందజేస్తున్న ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా (ఫైల్)



ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో టీఎస్‌కేసీ శిక్షణలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పద్మావతి (ఫైల్)

సండే స్పెషల్

ఖమ్మం సహకారనగర్: రోజు రోజుకు విద్యార్థుల ఆలోచన విధానాల్లో మార్పులు వస్తున్నాయి. గతంలో చదువు ఒక సారి.. ఉద్యోగానికి మరో సారి కుస్తీ పట్టే వారు... కానీ ఇప్పుడు చదువుతో పాటు ఉద్యోగ అవకాశాలకు కుస్తీ పడుతున్నారు. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని చదువుతో పాటు ఉద్యోగాల్లో స్థిరపడాలనే ఆలోచనలో విద్యార్థులున్నారు. అకాడమిక్ సిలబస్‌తో పాటు విద్యార్థులకు ప్రత్యేక కోర్సుల ద్వారా శిక్షణనిస్తుండటంతో ఉద్యోగ అవకాశాలు సులభమయ్యే అవకాశం కన్పిస్తుంది.

ఖమ్మం నగరంలో రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలుండగా వీటి పరిధిలో సుమారు 3,000 మంది విద్యనభ్యసిస్తున్నారు. ప్రథమ సంవత్సరం నుంచి విద్యార్థులకు తెలంగాణ స్కిల్స్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్(టీఎస్‌కేసీ) ఆధ్వర్యంలో శిక్షణను సైతం ఇస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా ఉద్యోగ అవకాశాలు త్వరితగతిన లభించనున్నాయి. డిగ్రీ కళాశాలల్లోని చేరిన విద్యార్థులకు ప్రథమ సంవత్సరం నుంచే ఉద్యోగాలకు అవసరమయ్యే వివిధ రకాల శిక్షణలు ఇస్తున్నారు. సంవత్సరానికి కొన్ని అంశాలను ఎంచుకొని ద్వితీయ సంవత్సరం చివరిలో, తృతీయ సంవత్సరానికి వచ్చే సరికి వివిధ కంపెనీలకు సంబంధించిన ఇంటర్వ్యూలకు హాజరయ్యేందుకు అవసరమైన శిక్షణిస్తున్నారు.

శిక్షణ ఇలా..

గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉద్యోగ అవకాశాలు లభించేందుకు శిక్షణలు దోహదపడుతున్నాయి. టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉద్యోగాలకు అవసరమయ్యే ప్రధానమైన అంశాలుగా ఉన్న బేసిక్స్, కమ్యూనికేషన్, కంప్యూటర్, సాఫ్ట్, ఇంటర్వ్యూ, రెస్యూమ్ తయారీ విధానం, ఇంగ్లీష్ భాషపై పట్టు పెంచుకోవటం తదితర అంశాలపై శిక్షణనిస్తున్నారు.

కళాశాలల్లో ప్లేస్‌మెంట్స్..

డిగ్రీ కళాశాలల్లోనే వివిధ కంపెనీలకు చెందిన బాధ్యులు ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆయా కళాశాలల్లో ఐసీఐసీఐ, జస్ట్ డయల్, రెడ్డీస్ ల్యాబ్, వెస్ట్‌కూల్, విప్రో, ఎస్‌బీఐ కార్డ్స్, అపోలో, స్కిల్ ప్రో, ఆర్బిట్, జియో జాబ్ డ్రైవ్ తదితర కంపెనీలు ప్లేస్‌మెంట్స్ నిర్వహించగా పలువురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

ఉద్యోగం సులువని..



డిగ్రీ చదువుకుంటేనే ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నం చేయటం ద్వారా ఉద్యోగానికి అవసరమయ్యే అంశాలు నేర్చుకోవటం సులువుగా ఉంటుంది. టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ తదితర అంశాలపై శిక్షణనిస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా భవిష్యత్‌లో జరిగే ఏదైనా కంపెనీల్లో ఇంటర్వ్యూలకు సులభంగా హాజరై ఉద్యోగం సాధిస్తాననే నమ్మకం కలిగింది.

– కె.అమూల్య, ఎంపీసీఎస్, తృతీయ సంవత్సరం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం

శిక్షణ తీసుకుంటున్నా..



నేను డిగ్రీ ప్రథమ సంవత్సరం నుంచే టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నాను. మొదటి నుంచి శిక్షణ పొందటం ద్వారా ఉద్యోగ అవకాశాలు సులభంగా సాధించవచ్చు. బేసిక్స్, కంప్యూటర్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలపై శిక్షణ పొందాను. పూర్తిస్థాయిలో శిక్షణపొంది ధైర్యంగా ఇంటర్వ్యూలకు హాజరవుతాననే విశ్వాసం ఉంది.

– పి.శ్వేత, బీకాం, ద్వితీయ సంవత్సరం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం

ధైర్యం వచ్చింది..



ప్రస్తుత పోటీ ప్రపంచంలో స్కిల్స్ చాలా అవసరం. ఇంగ్లీష్ భాషపై పట్టు ఉండటంతో పాటు ఇతర అంశాలపై అవగాహన ఉంటేనా ఉద్యోగం సాధించేందుకు కొంత ఉపయోగం ఉంటుంది. అయితే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో అవసరమైన శిక్షణను తీసుకుంటున్నాను. దీని ద్వారా ధైర్యంగా ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగం సాధిస్తాననే నమ్మకం వచ్చింది.

– మద్దెల గణేష్, డిగ్రీ తృతీయ సంవత్సరం, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల, ఖమ్మం

శిక్షణ ఎంతో ఉపయోగం..



విద్యార్థులకు చదువుకునే సమయంలో ఉద్యోగ అవకాశాలు లభించేలా శిక్షణనిస్తున్నాం. దీని ద్వారా ఇప్పటికే అనేక మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సహకారంతో టిఎస్‌కెసి ద్వారా వివిధ అంశాలపై శిక్షణనిస్తున్నాం. సాఫ్ట్‌స్కిల్స్,కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలు కీలకంగా ఉంటున్నాయి.

– అనురాధ, కో ఆర్డినేటర్, టీఎస్‌కేసీ, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం టౌన్–1 దానవాయిగూడెం, గాంధీచౌక్ 33/11 సబ్‌స్టేషన్లకు ఉన్న 33 కేవీ విద్యుత్ తీగలకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ మాల్విక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సారథినగర్, వెంకటేశ్‌నగర్, ఫిష్‌హౌస్ లైన్, గాంధీచౌక్, మోతీనగర్, గాంధీనగర్, కిన్నెరసాని, నర్తకి థియేటర్ల రోడ్లు, పీయస్ఆర్, ఎమ్మార్వో ఆఫీస్, పంపింగ్‌వెల్ రోడ్లు, బొక్కల గడ్డ, పీసీకే తోట, రంగనాయకుల గుట్ట, జహీర్ పుర తండా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

ఇల్లెందు క్రాస్ సబ్‌స్టేషన్ రోడ్ పరిధిలో..

ఇల్లెందు క్రాస్ రోడ్ 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు, లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–3 ఏఈ బి.తావుర్యా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బైపాస్ రోడ్, వేణుగోపాల్‌నగర్, విజయనగర్ కాలనీ, బ్యాంక్ కాలనీ, ఎన్టీఆర్ సర్కిల్, వీడీవోస్ కాలనీ, కవిరాజ్ నగర్, గట్టయ్యసెంటర్, ప్రశాంతినగర్, వైరారోడ్ జడ్పీసెంటర్, కోర్టు ఏరియా, జమ్మిబండ ఏరియా, సీక్వెల్ రోడ్లులలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని,

ఖమ్మంఅర్బన్: నగరంలోని టేకులపల్లి, రఘునాథపాలెం మండలంలోని వీవీపాలెం సబ్‌స్టేషన్లు మరమ్మతుల దృష్ట్యా ఆదివారం వాటి పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎఈ ఆశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వీవీపాలెం, జీఆర్ఆర్ శ్రీనివాసమ్, నూతన కలెక్టరేట్, వేపకుంట్ల, చింతగుర్తి, ఖానాపురం, టేకులపల్లి, చైతన్యనగర్, కేసీఆర్ టౌన్‌షిప్, వైఎస్ఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

క్లుప్తంగా

సెలవు ప్రకటించాలి

కామేపల్లి: హిందువుల ఆరాధ్య దైవం అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని బీజేపీ మండలాధ్యక్షుడు జర్పుల రామారావు డిమాండ్ చేశాడు. శనివారం కామేపల్లిలో ఆయన మాట్లాడారు. భూక్యా శ్రీనునాయక్, భాస్కర్‌నాయక్, జర్పుల కృష్ణనాయక్, పోలూరి చంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య, రంగారావు, కొంగర రామారావు, అమిరినేని దయానంద్, నాగుబండి హన్మంతరావు, కర్లపాటి రాజు, జాలే శ్రీను, వేముల వెంకట్, రాయల రమణయ్య, గుగులోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సెమినార్‌ను జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం: ఖమ్మం సుందరయ్యభవన్‌లో ఆదివారం లెనిన్ శత వర్థంతి సందర్భంగా నిర్వహించే సెమినార్‌ని జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు షేక్ బషీరుద్దిన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. లెనినిజం–సమకాలీన ప్రపంచం అనే అంశంపై సాయంత్రం 5 గంటలకు సెమినార్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

పశు వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నేలకొండపల్లి: మండలంలోని చెన్నారం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు, లేగదూడలకు నట్టల నివారణ మందు పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... రైతులకు పశు వైద్య సేవలు మరింత చేరువలో అందించేందుకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్.టి.సంజయ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు, చింతనిప్పు సైదులు, భాస్కర్ రావు, బండారుపల్లి వెంకటేశ్వర్లు, గోపాల మిత్రలు తాజ్‌పాషా, నాగరాజు, పాండురంగయ్య, నరేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

కామేపల్లి: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్‌ను తహసీల్దార్ సుధాకర్ శనివారం ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మికుల పక్షాన నిలబడి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను, ఏర్పుల శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గుంటూరుకారం
వినోద	సైంధవ్
సాయిరాం	నా సామిరంగ, గుంటూరుకారం
ఆదిత్య	సలార్
శ్రీనివాస	హనుమాన్
సుందర్	హనుమాన్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	3
వంకాయ	20		20
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	56		20
కాకర	56	చుక్కకూర	3
బీర	50		20
దొండ	24	తోటకూర	2
పొట్లకాయ	40		10
నాటుచిక్కుడు	110	గోంగూర	2
గోరుచిక్కుడు	60		10
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	50		30
క్యారెట్	36	పుదీన	1
క్యాప్సికం	56		20

-ఖమ్మం వ్యవసాయం

నాణ్యతా ప్రమాణాలతో అధిక లాభం



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ శ్రీనివాసరావు

కామేపల్లి: మిర్చి రైతులు పంట విక్రయ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే అధిక లాభం ఉంటుందని ఖమ్మం వ్యవసాయ శాఖ ఏడీఏ అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ముచ్చర్ల, మద్దులపల్లి, కామేపల్లి గ్రామాల్లో శనివారం మిర్చి కోత దశతో పాటు ఆరబెట్టి విక్రయించే సమయంలో చేపట్టాల్సిన మెళుకువలను క్షేత్ర స్థాయిలో వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్తిగా పండిన కాయలనే మాత్రమే కోయాలని, మిర్చి ఎండిన తర్వాత గ్రేడింగ్ విధానమే కీలకమన్నారు. తాలు కాయతో పాటు మచ్చ వచ్చిన కాయలను వేరు చేయాలని సూచించారు. తేమ 11 శాతం ఉన్నప్పుడే అమ్మకానికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ తారాదేవి, ఏఈఓ శ్రీకన్య, ఉషా, జగదీశ్వర్, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యమివ్వాలి



క్రిస్టియన్ జేఏసీ సమావేశంలో సంఘం ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: తెలంగాణ సాధనకు నిర్వహించిన ఉద్యమంలో పాల్గొన్న క్రిస్టియన్లకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యమివ్వాలని క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ కోరారు. శనివారం ఖమ్మం నగరంలోని ఖానాపురం వేణుగోపాల్‌నగర్–2 ఏసుక్రీస్తు స్వస్థత ప్రార్థనా మందిరంలో జిల్లా క్రిస్టియన్ల జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ.. క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర స్థాయి సమావేశం ఈ నెల చివరి వారంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి క్రిస్టియన్ తెలంగాణ ఉద్యమకారులు, జేఏసీ నేతలు పాల్గొంటున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షులు కోరుకొండ ప్రసాద్, రత్నరాజు, మేకల సారయ్య, రమేష్, స్టీఫెన్, బాదియా, పద్మ, జానమ్మ, సీతమ్మ, విజయలక్ష్మీ, సుజాత, ఇందిర, కళావతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



మాట్లాడుతున్న హెచ్‌ఎం వెంకటేశ్వర్లు

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం సంభానినగర్ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం కట్టా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనదించి మెరుగైన ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడుతూ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. ఈ నెల 29న జరిగే ఎన్నికల్లో తల్లిదండ్రులు పాల్గొని మంచి వ్యక్తులను చైర్మన్, వైస్‌చైర్మన్లుగా ఎంపిక చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఉపాధ్యాయులు టి.జీవన్, బి.ఉపేందర్, పి.వసంత, ఆర్.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

నేలకొండపల్లి: పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికకు సంబంధించి శనివారం అన్ని ప్రభుత్వ పాఠశాలలో నోటిఫికేషన్‌ను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విడుదల చేశారు. ఈ నెల 29న ఎన్నికలు నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్‌లో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పాఠశాల ఆవరణలో కమిటీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల జాబితా ను ప్రకటించారు. నోటీస్ బోర్డులో పేరు ఉన్న వారు మాత్రమే ఓటు హక్కు కలిగిన వారని ప్రధానోపాధ్యాయులు ప్రకటించారు.

నివాళి

రఘునాథపాలెం: మండలంలోని పాపటపల్లి రైల్వే హమాలీ యూనియన్ అధ్యక్షులు లింగబోయిన వెంకటేశ్వర్లు శనివారం మృతిచెందగా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. బోయిన లక్ష్మణ్‌గౌడ్ ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు..

కూసుమంచి: మండలంలోని ధర్మాతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు కూసుమంచి మాజీ సర్పంచ్ జర్పుల మూన్యానాయక్ శనివారం మృతిచెందగా పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సంతాపాన్ని తెలియజేశారు.

బైబిల్ పరీక్ష



విజేతలకు బహుమతులు అందజేత

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఖానాపురం ఎన్నెస్పీ కెనాల్ పక్కన ఎంఎస్ కన్వెన్షన్‌లో శనివారం హోలీ స్పిరిట్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు పసలపూడి రమేష్ ఆధ్వర్యంలో క్రైస్తవులకు బైబిల్ పరీక్ష నిర్వహించా. ఈ సందర్భంగా పరీక్షలో ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందజేశారు. పాస్టర్లు అబ్రహం, సత్యం, రాజన్న, సంజీవరావు, ఏసీపీ ప్రసన్న కుమార్, డాక్టర్లు కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్ఫినిటీ పరీక్షలో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: ఆదిత్యా బిర్లా వరల్డ్ అకాడమీ, బిట్స్ పిలానీలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇన్ఫినిటీ గణితశాస్త్ర పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఇటీవల బాంబేలోని నేషనల్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా, వర్లీలో నిర్వహించిన గణితశాస్త్ర పోటీల్లో మొత్తం 16 దేశాల నుంచి 520 టీములు పాల్గొనగా సౌత్ ఇండియా నుంచి ఎంపికైన పది టీముల్లో 5 టీమ్‌లే ఎంపిక కావటం గర్వకారణమన్నారు. వ్యక్తిగత చాంపియన్‌షిప్‌లో హార్వెస్ట్ విద్యార్థులు కె.హర్షిత్, కె.పన్విక్ చౌదరి, ఎం.శ్రీకర్‌రెడ్డి టీమ్ చాంపియన్‌షిప్ సాధించారని, అదే విధంగా కె.పన్విక్ చౌదరి, హర్షిత్‌లు బంగారు పతకం, అన్విదారెడ్డి రజత పతకం, మరో ఐదుగురు కాంస్య పతకం సాధించారన్నారు. ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్స్‌పో ప్రదర్శన



ఎగ్జిబిట్లను తిలకిస్తున్న విద్యార్థులు

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేటలో కారుణ్య విద్యాభవన్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు సైన్స్, సోషల్, ఇంగ్లీషులలో ఎక్స్‌పో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్, సోషల్, ఇంగ్లీష్‌లకు సంబంధించిన ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ రెస్సీ మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అంశాల్లో తర్ఫీదునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం చోరీపై కేసు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం శ్రీరాంనగర్ వాసికి చెందిన ద్విచక్ర వాహనం చోరీపై ఖమ్మం అర్బన్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. శ్రీరాంనగర్‌కు చెందిన పసుపులేటి బాలాజీ గతనెల 17న తన వాహనం చోరీకి గురికాగా, ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదని పేర్కొంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆధారాలతోనే ఓటు నమోదు చేయండి



సూచనలు ఇస్తున్న కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మం మామిళ్లగూడెం: అన్ని అధారాలు ఉంటేనే ఓటు నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం ఎస్ఎస్ఆర్ 2024 స్పెషల్ డ్రైవ్ క్యాంపెయిన్ ఎఫ్ 6, 7, 8 కొత్త ఓటు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ మేరకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... డెత్ ఫార్మ్ తీసుకునేటప్పుడు వాళ్ల వాంగ్మూలం గాని డెక్స్ సర్టిఫికెట్ గాని తీసుకోవాలని ఆర్పీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలింపుపై ఫిర్యాదు



రహదారి వెంట తవ్విన ప్రాంతం

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురం గ్రామ పంచాయతీలో సీసీ రహదారులకు ప్రభుత్వ రహదారి వెంట మట్టి తవ్వకాలు చేపడుతున్నారని గ్రామస్తులు కలెక్టర్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లకు గతంలో మొరం పోయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేయటంతో ఇటీవల గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రామంలోని రహదారి వెంట ఉన్న ప్రభుత్వ భూమిని తరలిస్తుండటంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టి తవ్వకాలతో గుంతలు పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆరోపించారు. రోడ్డు పక్కనే తవ్వి మట్టి పోయటంపై అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే రహదారి బిల్లులను వెంటనే రికవరి చేయాలని కోరారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో సొసైటీ డైరెక్టర్ బొల్లినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బీ.శ్రీనివాస్, రావెళ్ల కృష్ణారావు, ఏలూరి సురేష్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు



ఎమ్మెల్సీ ఓటు నమోదు అవగాహన కల్పిస్తున్న నాయకులు

రఘునాథపాలెం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కోయచలక గ్రామంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం చేపట్టారు. శనివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. డిగ్రీ ప్రొవిజినల్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు, ఓటరు బడి కార్డు, రెండు పాసుపోర్టు ఫొటోలతో ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచం ద్రరావు, మాధంశెట్టి హన్మంతరావు, చెరుకూరి ముత్తయ్య, సీతారాములు, అమరం అప్పారావు, మడుపు వీరభద్రం, శ్రీనివాసరావు, అమరం సత్యనారాయణ, చెరుకు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

నేలకొండపల్లి: ఫిబ్రవరి 11, 12 తేదీల్లో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.వెంగళరావు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ కె.జమలారెడ్డి, ఎస్‌టీవో ఎస్.వి.కృష్ణారావు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... సభకు సంఘాలకు అతీతంగా అందరూ హాజరు కావాలని, విద్యాభివృద్ధికి ఈ మహాసభలు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు టి.గోవిందరావు, యం.రవికిషోర్, పెద్ది జగన్నాథం, హనుమంతరావు, రామరావు, వీరభద్రం, భాగ్యలక్ష్మి, మధురమణి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

అయోధ్య అక్షింతలు పంపిణీ



తిరుమలాయపాలెం: ఎర్రగడ్డలో..

తిరుమలాయపాలెం: మండలంలోని ఎర్రగడ్డలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను శనివారం రాత్రి గ్రామస్తులు పంపిణీణి చేశారు. మేళతాళాలతో ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు.

కామేపల్లి: మండలంలోని జోగ్గూడెంలో స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జర్పుల చంద్రునాయక్, హరిదాస్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, రామోజీనాయక్, భట్టు శంకర్‌నాయక్, రాములు, రాజేష్, రమేష్ తదితరులున్నారు.